Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

బుధవారం, 28 జూలై 2024 విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 79 | పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా గోకులాష్టమి ఆస్థానం

IRS PUBLICATIONS

irspublications12@gmail.com


## రెండు ట్రిలియన్ డాలర్ల..

# ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం

### నీతి ఆయోగ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి-సూర్య వాస్తవం**

రాష్ట్రాన్ని 2047 నాటికి రెండు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. నీతి ఆయోగ్ ప్రతినిధులతో మంగళవారం ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వికసిత్ ఎపి -2047 రూపకల్పనపై చర్చించారు. అప్పటికి 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్‌ను సిద్ధం చేస్తున్నట్లు చంద్రబాబునాయుడు తెలిపారు. మాక్రో టు మైక్రో విధానం అవలంబించేలా చర్యలు తీసుకోనున్నామని వివరించారు. రానున్న ఐదేళ్లకు జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్లు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని హై వేల్యూ అగ్రీ ప్రాసెసింగ్ హబ్‌గా రూపొందించడంతోపాటు పారిశ్రామికంగా యువతలో నైపుణ్యం పెంచేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. దేశ తూర్పుతీరానికి రాష్ట్రాన్ని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. పరిశ్రమలు, పునరుత్పాదక విద్యుదుత్పత్తికి కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివద్ధి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వున్న ముఖ్య నగరాలను గ్రోత్‌సెంటర్లుగా మారుస్తామని, అందరికీ అత్యాధునిక వైద్యసేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పర్యావరణ అనుకూల అభివృద్ధిపై దృష్టి సారించేలా ప్రణాళికలను రూపొందిస్తామని వివరించారు. డిజిటల్ గవర్నెన్స్, ఆర్థికాభివృద్ధికి రాష్ట్రాన్ని ఓ నమూనాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.



### అర్చకుల వేతనం పెంపు

**అమరావతి-సూర్య వాస్తవం:** అర్చకులకు వేతనం పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. నెలకు రూ.10 వేలు ఉన్న వేతనం ఇకపై రూ.15 వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. దేవాదాయశాఖపై సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. వేతనం పెంపు ద్వారా ప్రభుత్వంపై ఏటా రూ.10 కోట్లు భారం పడుతుందన్నారు. దూప దీప నైవేద్యం కోసం ఆలయాలకు ఇచ్చే మొత్తం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల ఏడాదికి రూ.32 కోట్లు అదనపు భారం పడుతుందన్నారు. వేద విద్య చదువుకుని నిరుద్యోగులుగా ఉన్నవారికి నెలకు రూ.3 వేలు భృతి ఇవ్వాలన్నారు. నాయీ బ్రాహ్మణులకు కనీసం రూ.25 వేలు వేతనం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ ట్రస్టు బోర్డుల్లో ఇద్దరు చొప్పున బోర్డు సభ్యులను అదనంగా తీసుకుంటామన్నారు. రిలీజియస్ టూరిజం ప్రమోషన్ కోసం దేవాదాయ, అటవీశాఖ,

- మిగతా 2లో..



### వయనాడ్ పునరుజ్జీవనానికి

# సహకరించండి

**- ప్రధాని మోడీకి కేరళ సిఎం పినరయి విజయన్ వినతి**

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** కొండచరియలు విరిగిపడి చిన్నాభిన్నం అయిన వయనాడ్ పునరుజ్జీవనానికి సహకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కోరారు. ఈ మేరకు మంగళవారం నాడిక్కడ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వయనాడ్ విపత్తుపైనే ప్రధానంగా ఆయన మోడీతో చర్చించారు. ఈ విపత్తులో సర్వం కోల్పోయిన బాధితుల పునరావాసం కోసం కేంద్రం ఉదారంగా స్పందించి సముచితమైనరీతిలో ఆర్థిక సహాయం అందించాలని కేంద్రాన్ని విజయన్ కోరినట్లు కేరళ ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ) తెలిపింది. ఈ విపత్తుపై వివరణాత్మక సమగ్ర

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

### కంగనా రైతులను

# అవమానించారు



**న్యూఢిల్లీ-సూర్యవాస్తవం:** 'రైతుల నిరసనలపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు . కంగనా తన వ్యాఖ్యలతో " రైతులను అవమానించారని " కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకుడిపై ఆగ్రహాన్ని మరింత పెంచారు. రైతుల పోరాటాలను కంగనా పోల్చి , వారిని "రేపిస్టులు మరియు విదేశీ శక్తుల ప్రతినిధులు"గా ముద్రవేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ విమర్శించారు. ' రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన మోడీ ప్రభుత్వ ప్రచార యంత్రాంగం నిరంతరం వారిని అవమానించడంలో నిమగ్నమై ఉంది. 378 రోజుల మారథాన్ పోరాటంలో 700 మంది సహచరులను బలిగొన్న రైతులను 'రేపిస్టులు' అని బిజెపి ఎంపి వ్యాఖ్యలు మరియు 'విదేశీ శక్తుల ప్రతినిధులు' బిజెపి రైతు వ్యతిరేక విధానాలు మరియు ఉద్దేశాలకు మరింత నిదర్శనం" అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో ఒక పోస్ట్‌లో

- మిగతా 2లో..

### 75 మంది గురుకులం..

# విద్యార్థులకు అస్వస్థత

**కలుషిత ఆహారం తినడం వల్లే అస్వస్థతకు గురైనట్లు అనుమానాలు**



**కాకినాడ-సూర్య వాస్తవం**

కాకినాడ జిల్లా ఏలేశ్వరంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 75 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కలుషిత ఆహారం తినడం వల్లే అస్వస్థతకు గురైనట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున ఐదుగురు విద్యార్థులు వాంతులు, విరేచనాలతో బాధపడ్డారు. వెంటనే వారిని ఏలేశ్వరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మరి కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురవ్వడంతో వారిని కూడా ఆస్పత్రికి తరలించారు. మొత్తం 75 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఏలేశ్వరం పిహెచ్‌సి సూపరింటెంట్ డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో వైద్య బృందం వారికి వైద్యసేవలు అందించింది. సోమవారం మధ్యాహ్నం భోజనంలో క్యారెట్, పచ్చి శనగపప్పుతో

- మిగతా 2లో..

### ప్రజారోగ్యానికి చంద్రబాబు

# సర్కార్ ఉరితాడు

**- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



**అమరావతి-సూర్య వాస్తవం:** రాష్ట్రంలో ప్రజారోగ్య రంగానికి చంద్రబాబునాయుడి ప్రభుత్వం ఉరితాడు బిగిస్తోందని వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందకుండా చేస్తోందని ఎక్స్ వేదికగా మంగళవారం ట్వీట్ చేశారు. ఇప్పటికే స్పెషలిస్టు వైద్యులతో సహా వైద్య సిబ్బంది నియామకాల్ని ఆపడం ద్వారా జీరో వేకెన్సీ పాలసీకి గండికొడుతున్నారని పేర్కొన్నారు. మరోవంక బిల్లులు చెల్లించకుండా ఆరోగ్యశ్రీని నీరుగారుస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది కొత్తగా ప్రారంభం కావాల్సిన ఐదు మెడికల్ కాలేజీలను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే అందుకు సాక్ష్యమని తెలిపారు. ఈ ఏడాది ఆ మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభం కాకపోవడం టిడిపి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రజారోగ్య రంగాన్ని పటిష్టం చేయడం కోసం అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని, ఇప్పుడు వాటన్నింటినీ దెబ్బతీస్తున్నారని తెలిపారు. మెడికల్ కాలేజీలన్నింటినీ ప్రైవేటుపరం చేసి,

- మిగతా 2లో..

## వయనాడ్ పునరుజ్జీవనానికి
# సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

నివేదికను కూడా ప్రధానికి ముఖ్యమంత్రి అందజేసినట్లు పేర్కొంది. మరోవైపు వయనాడ్ పునరావాసంతో సహా బాధితులను ఆదుకోవడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించేందుకు పినరయి విజయన్ గురువారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. ప్రధానంగా బాధిత కుటుంబాలకు శాశ్వత వసతి ఏర్పాటు చేయడం పెద్ద సవాలుగా మారిన నేపథ్యంలో అన్ని వసతులతో కూడిన టౌన్‌షిప్‌ను సిద్ధం చేస్తామని ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆన్‌లైన్‌లో నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో రాజకీయ పార్టీల నేతలతో పాటు రెవెన్యూ, అటవీ, జలవనరులు, విద్యుత్తు, రవాణా, రిజిస్ట్రేషన్, ఆర్థిక, పబ్లిక్ వర్క్స్, షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన సంక్షేమ శాఖ మంత్రులు, ముఖ్య కార్యదర్శులు పాల్గొంటారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. వయనాడ్‌లో భారీ కొండచరియలు విరిగిపడడంతో 308 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి విదితమే. మెప్పాడి ప్రాంతంలోని చూరల్‌మల, ముండక్కై ప్రాంతాలు పూర్తిస్థాయిలో విధ్వంసానికి గురయ్యాయి.

## కంగనా రైతులను
# అవమానించారు

(మొదటి పేజీ తరువాయి)

రాశారు. కనీస మద్దతు ధరపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ గాంధీ బిజెపిపై మరింత దాడి చేశారు. "ఈ సిగ్గుమాలిన రైతు వ్యతిరేక ప్రకటనలు పశ్చిమ ఉత్తరప్రదేశ్, హర్యానా మరియు పంజాబ్‌లతో సహా దేశవ్యాప్తంగా రైతులకు ఘోర అవమానం , వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించలేము. రైతుల ఉద్యమాన్ని ఉపసంహరించుకునే సమయంలో ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. అమరవీరులైన రైతుల కుటుంబాలకు ఎటువంటి ఉపశమనం అందించబడలేదు మరియు ఇప్పుడు వారి పాత్ర హత్య కొనసాగుతోంది, "అన్నారాయన. రైతులకు ఎంఎస్‌పికి భారత కూటమి చట్టపరమైన హామీనిస్తుందని కూడా ఆయన నొక్కి చెప్పారు . "ఆహారం ఇచ్చేవారిని అగౌరవపరచడం మరియు వారి గౌరవంపై దాడి చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం రైతులకు చేసిన ద్రోహాన్ని దాచలేము అన్నారు.

## ప్రజారోగ్యానికి చంద్రబాబు
# సర్కార్ ఉరితాడు

(మొదటి పేజీ తరువాయి)

కలిపిన కూర, సాయంత్రం పచ్చి శనగపప్పు, క్యాబేజీతో కలిపిన కూరను వడ్డించినట్టు విద్యార్థినులు తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శించారు. మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ%ఔ% ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని, ఆహారం, నీటి నమూనాలను ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. పాఠశాలలో తాగునీటి ట్యాంకును, పైపులైన్లను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. ఈ పాఠశాలలో మొత్తం 605 మంది విద్యార్థులు ఉన్నారని, మిగిలిన విద్యార్థులందరూ బాగానే ఉన్నారని తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కాకినాడ జిల్లా కార్యదర్శి గంగాసూరిబాబు విద్యార్థులను పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఘటనపై విచారణ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు.

## గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఉధృతం

**- హిజ్బుల్లాల ప్రతిఘటనతో లెబనాన్‌పై వెనక్కి..**

**జెరూసలెం-సూర్య వాస్తవం:** అమెరికా అండతో గాజాపై ఇజ్రాయిల్ దాడులను మరింత తీవ్రతరం చేసింది. లెబనాన్‌పై దాడికి హిజ్బుల్లాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకావడంతో కొంచెం వెనక్కి తగ్గిన ఇజ్రాయిల్ సైన్యం గాజాపై మాత్రం తన ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. గాజా సిటీ నుంచి ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ మరో హుకుం జారీ చేయడంతో గాయాలతో నడవలేని స్థితిలో ఉన్న పాలస్తీనీయులు సెంట్రల్ గాజాలోని అల్ అక్సా ఆస్పత్రిలో తలదాచుకునేందుకు వెళ్తుండగా వారిపై ఇజ్రాయిల్ డ్రోన్లతో దాడులు చేసి ఏడుగురిని బలి తీసుకుంది. లెబనాన్ దక్షిణ సరిహద్దుపై భారీగా యుద్ధవిమానాలతో దాడి చేయగా, దీనికి హిజ్బుల్లాలు గట్టిగా సమాధానమిచ్చారు. దీంతో లెబనాన్‌పై దాడుల నుంచి కొంచెం వెనక్కి తగ్గింది. కాల్పుల విరమణ, బందీల పరస్పర మార్పిడి కోసం ఈజిప్టు రాజధాని కైరోలో జరుగుతున్న చర్చలు ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతున్నాయి. ఇజ్రాయిల్ విధించిన కొత్త షరతులను హమాస్ తిరస్కరించింది. ఐరాస భద్రతా మండలి, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చేసిన ప్రతిపాదనలకు ఇజ్రాయిల్ కట్టుబడి ఉండాలని హమాస్ డిమాండ్ చేసింది. లెబనాన్, ఇజ్రాయిల్ మధ్య దాడులు ప్రతి దాడులతో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆదివారం రద్దు చేసిన తమ విమానాలను జోర్డానియన్ ఎయిర్‌లైన్స్ సోమవారం పునరుద్ధరించింది. గత 10 మాసాలుగా గాజాపై ఇజ్రాయిల్ అత్యంత పాశవికంగా సాగిస్తున్న దాడులను తాత్కాలికంగా నిలుపుచేసేందుకు జరుగుతున్న చర్చలు ఎలాంటి తుది ఒప్పందం కుదరకుండానే ముగిశాయి. గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరితే తమ దాడులు ఆపేస్తామని హిజ్బుల్లా నాయకుడు హసన్ నస్రల్లా అంతకుముందు తెలిపారు. ఆదివారం నాటి ప్రతీకార చర్య సరిపోనట్లైతే తర్వాత స్పందించే హక్కును తాము అట్టిపెట్టుకున్నామని హమాస్ నేత ఇజ్రాయిల్‌ను హెచ్చరించారు. ఇజ్రాయిల్, లెబనాన్‌లో పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు.

## రెండు ట్రిలియన్ డాలర్ల..
# ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం

(మొదటి పేజీ తరువాయి)

పర్యాటకశాఖల మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయమనున్నట్లు వెల్లడించారు.

### విద్యార్థులు, డ్వాక్రా మహిళలకు ఎలక్ట్రిక్ సైకిళ్లు

**అమరావతి-సూర్య వాస్తవం:** డ్వాక్రా మహిళలు, విద్యార్థులకు ఎలక్ట్రిక్ సైకిళ్లను సబ్సిడీతో అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఇఇఎస్ఎల్) సిఇఒ విశాల్ కపూర్ ప్రతిపాదించారు. పిఎంఎవై పథకంలో భాగంగా ఇళ్లకు ఇంధన సామర్థ్య పరికరాలను సబ్సిడీలో అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇ-సైకిళ్లు, విద్యుత్ పరికరాలు అందిస్తామని తెలిపారు. విశాల్ కపూర్‌తో పాటు ఆ సంస్థ ప్రతినిధులతో సచివాలయంలో ముఖ్యమంత్రి మంగళవారం సమావేశమయ్యారు. ఎలక్ట్రికల్ సైకిల్ మోడళ్లను ముఖ్యమంత్రికి చూపించడంతో పాటు పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఎపిని బెస్ట్ ఎనర్జీ ఎఫిషియంట్ (ఉత్తమ ఇంధన సామర్థ్యం) రాష్ట్రంగా మార్చుతామన్నారు. ఇఇఎస్-



ఎల్‌తో గృహ నిర్మాణం, ఇంధన, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ సహా పలు కీలక విభాగాలు కలిసి పనిచేస్తాయని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి ఆర్థికంగా, పర్యావరణ పరంగా లబ్ధిచేకూరేలా విధానాలు ఉండాలని, ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఆర్‌టిసిలోనూ పెద్దయెత్తున విద్యుత్ వాహనాలను ప్రమోట్ చేస్తున్నామని, ప్రభుత్వ భవనాల్లోనూ సోలార్ వినియోగం పెంచబోతున్నట్లు తెలిపారు. గతంలో 25 లక్షల ఎల్ఇడి వీధి దీపాలు ఏర్పాటు చేశామని, గత ప్రభుత్వం వీటి నిర్వహణను గాలికొదిలేసిందని విమర్శించారు. దీనివల్ల 60 శాతం దీపాలు వెలుగుతున్నాయని చెప్పారు. త్వరలో మళ్లీ ఎల్ఇడి దీపాల వెలుగులు తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు ఎ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సిజిఎఫ్ కింద 243 పనులు, టిటిడి శ్రీవాణి ట్రస్టు కింద వివిధ ప్రాంతాల్లో తలపెట్టిన 1,797 పనులు ప్రారంభం కాలేదని, వాటిని నిలుపుదల చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఇప్పటికే మొదలైన పనులను పూర్తి చేయాలన్నారు. ఆలయాల ఆస్తుల పరిరక్షణకు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైతే ప్రైవేటు సెక్టారు భాగస్వామ్యంతో హోటళ్ల నిర్మాణం చేపట్టి యాత్రికులకు వసతులు కల్పించాలన్నారు. ఈ సమీక్షలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనరు సత్యనారాయణ పాల్గొన్నారు.

## 75 మంది గురుకులం..
# విద్యార్థులకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

కలిపిన కూర, సాయంత్రం పచ్చి శనగపప్పు, క్యాబేజీతో కలిపిన కూరను వడ్డించినట్టు విద్యార్థినులు తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరామర్శించారు. మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ%ఔ% ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని, ఆహారం, నీటి నమూనాలను ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. పాఠశాలలో తాగునీటి ట్యాంకును, పైపులైన్లను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. ఈ పాఠశాలలో మొత్తం 605 మంది విద్యార్థులు ఉన్నారని, మిగిలిన విద్యార్థులందరూ బాగానే ఉన్నారని తెలిపారు.



ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కాకినాడ జిల్లా కార్యదర్శి గంగాసూరిబాబు విద్యార్థులను పరామర్శించారు.

# తిహార్ జైలు నుంచి ఎమ్మెల్సీ కవిత విడుదల

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అయిదు మాసాలుగా తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవిత మంగళవారం బెయిలుపై విడుదలయ్యారు. ఆమె దాఖలు చేసిన బెయిలు పిటిషన్‌పై జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం రూ. 10 లక్షల పూచీకత్తుపై షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. కవిత తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహ్తగి, వాదించగా, ఇడి తరుపున ఎస్వీ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం కోర్టు ఆమెకు బెయిలు మంజూరు చేసింది. దీంతో మంగళవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఆమె తీహార్ జైలు నుంచి బయటకొచ్చారు. స్వాగతం పలకడానికి వచ్చిన కొడుకు ఆర్య, భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బావ హరీష్ రావును చూసి కవిత భావోద్వేగానికి లోనయ్యారు.

వారిని పట్టుకుని బోరున ఏడ్చేశారు. ఆ తరువాత తమాయించుకున్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన అనంతరు కవిత మీడియాతో మాట్లాడుతూ, తనను, తన కుటుంబాన్ని ఇబ్బందికి గురిచేసిన వారు వడ్డీతో సహా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. తాను ఇప్పుడే ఎవరి గురించి చెప్పాల్సిన అవసరం లేదని. తాను మొండిదాన్నే కానీ, మంచి దాన్ని అన్నారు. జైలుకు పంపి నన్ను జగమొండిని చేశారని అన్నారు.



**మార్చి 26 నుంచి జైల్లోనే**

ఈ ఏడాది మార్చి 15న సోదాల పేరుతో ఇడి అధికారులు హైదరాబాద్ లోని కవిత నివాసానికి వెళ్లారు. అదే రోజు సాయంత్రం 5:20 నిమిషాలకు కవితను అరెస్ట్ చేసి అర్ధరాత్రి ఢిల్లీలోని ఇడి హెడ్డాఫీస్‌కు తరలించారు. ఆ తరువాత ప్రత్యేక కోర్టు ముందు ఆమెను హాజరుపరచగా జ్యుడిషియల్ రిమాండ్ విధించారు. అప్పటి నుంచి ఆమె తీహార్ జైలులోనే ఉన్నారు.

**రేవంత్ , బండి మధ్య చీకటి ఒప్పందం: బిఆర్ఎస్**

కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి మధ్య చీకటి ఒప్పందం ఉందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. కవితకు బెయిల్ మంజూరు తర్వాత ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మాజీ మంత్రులు గంగుల, వేముల ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కవిత బెయిల్ పై బిజెపి, కాంగ్రెస్ నేతల విమర్శలను ఖండించారు. కవిత బెయిల్ పై సంజయ్ కు అంత అక్కసు ఎందుకని ప్రశ్నించారు. సంజయ్, రేవంత్ మధ్య చీకటి ఒప్పందం ఉందన్నారు. అందులో భాగంగానే బీఆర్ఎస్ పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బెంగాల్ నుంచి రాష్ట్రానికి వచ్చిన అక్రమ డబ్బు, రాష్ట్రంలో రేవంత్ కుటుంబ సభ్యులు చేసిన స్కాంపై ఎందుకు సంజయ్ మాట్లాడడం లేదన్నారు. అలాగే.. హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీకి అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎందుకు స్పందించడం లేదన్నారు.

# సంపాదకీయం

## పోలవరం నుంచి తుంగభద్ర దాకా...!

ఆనకట్టలు ఆధునిక భారతావని అభివృద్ధికి చిహ్నాలు. అందుకే బాక్రానంగల్ ఆనకట్ట నిర్మాణం ప్రారంభిస్తూ ఆనకట్టలు ఆధునిక భారతదేశం దేవాలయాలు అన్నారు మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ. క్రీ.శ. రెండవ శతాబ్దంలో రాజు కరికాల చోళుడు మొదటి ఆనకట్టగా కల్లనై డ్యామ్ నిర్మించాడు. ఇప్పుడు 6 వేల ఆనకట్టలతో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. ఈ డ్యామ్‌లలో 80 శాతానికి పైగా నిర్మించి 25 ఏళ్లు దాటినవి కాగా 234 డ్యాముల వయస్సు వందేళ్లు దాటింది. ఇప్పుడు వాటి భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. డ్యాముల భద్రత, నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం దార్శనిక దృష్టితో 2021లో ఆనకట్టల భద్రతా చట్టం (డిఎస్ఏ) రూపొందించడం జరిగింది. ఆనకట్ట నిఘా, తనిఖీ, భద్రతపై జాతీయ కమిటీ, కేంద్ర స్థాయిలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) రాష్ట్ర స్థాయిలో డ్యామ్ భద్రత కమిటీ ఏర్పాటు చేయడం తప్పనిసరి అని ఈ చట్టం నిర్దేశిస్తోంది. అంతే కాకుండా డ్యామ్ వద్ద ప్రత్యేక డ్యామ్ సేఫ్టీ యూనిట్‌ని కలిగి ఉండాలి. క్రమం తప్పకుండా సమగ్ర భద్రతా మూల్యాంకనాలను నిర్వహించాలి. ప్రధానంగా డ్యామ్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ ఏజెన్సీలు కలిసి పనిచేసి ఆనకట్టల భద్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. ఆనకట్టల భద్రత, నిర్వహణ విషయంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందువలన ఆనకట్టల భద్రతా చట్టం (డిఎస్ఏ) నిష్ప్రయోజనంగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం కేవలం ఉచితాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ, అత్యంత ముఖ్యమైన సాగునీరు అందించే ప్రాజెక్టుల ప్రాముఖ్యతను విస్మరిస్తున్నారు. ఇక ఏపీలో అయితే గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగినంత నిర్లక్ష్యం, విధ్వంసం బహుశా ఎన్నడూ జరగలేదు. రెండు తెలుగు రాష్ట్రాలలోని సుమారు 13 లక్షల ఎకరాలకు సాగు నీరందించే శ్రీశైలం ప్రాజెక్టులో డ్యాం ఎదురుగా వంద మీటర్ల లోతున భారీ గొయ్యి ఏర్పడి డ్యాం భద్రతకే ముప్పులా పరిణమిస్తోంది. దీని మరమ్మత్తులకు రూ.10 కోట్లు అవసరమని కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఏప్రాన్, షార్ట్ కాంక్రీటింగ్ పనులు, ఇతర మరమ్మతులకు రూ.174 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపితే గత ప్రభుత్వం ఇచ్చింది రూ.10 లక్షలు మాత్రమే. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో సుమారు 10.16 లక్షల ఎకరాలకు సాగు నీరందించే ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ 175 గేట్లలో దాదాపు 100 గేట్లకు మరమ్మత్తులు చేయాల్సి ఉంది. పులిచింతల ప్రాజెక్టులో గేట్ల నిర్వహణ సరిగా లేక 2021 ఆగస్టు 5న 16వ నెంబరు గేటు కొట్టుకుపోయింది. గేట్ల నిర్వహణకు, ఇతర పనులకు అధికారులు ప్రతిపాదించిన రూ.1.66 కోట్లు నిధులు ఇవ్వనందున పైనుండి వరద నీరొస్తున్నా పూర్తి స్థాయిలో నింపకుండా, దిగువకు వదిలేసారు. గుండ్లకమ్మ ప్రాజెక్టులో గేట్ల మార్పిడికి రూ.3 కోట్లు ఇవ్వకపోవడం వలన 2022 ఆగస్టు 31న మూడో నంబరు గేటు, మరుసటి ఏడాది రెండో నంబరు గేటు కొట్టుకుపోయాయి. 2021లో పింఛా ప్రాజెక్టు మట్టికట్ట కొట్టుకుపోయింది. అదే ఏడాది ప్రాజెక్టు నిర్వహణా లోపం వల్ల అన్నమయ్య జలాశయం మట్టికట్ట కొట్టుకుపోయి 39 మంది అసువులు బాసారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సుంకేసుల, మైలవరం, జూరాల, నెల్లూరు జిల్లాలోని సోమశిల, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఎగువ పెన్నా తదితర జలాశయాల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వనందువలన అధ్వానంగా మారింది. డ్రిప్-2 పథకం క్రింద ప్రాజెక్టు మరమ్మత్తులకు కేంద్రం నుండి 70 శాతం నిధులు వచ్చే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోలేదు. ఇక ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రస్తుత స్థితిగతులు, నిర్మాణ జాప్యానికి, వ్యయం పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ సంస్థను మార్చడం, భూసేకరణ - సహాయ పునరావాస కార్యక్రమాల్లో తీవ్ర జాప్యం, ఆమోదం పొందిన డిపిఆర్‌లోని డిజైన్లలో మార్పులు కారణమని ఇటీవలే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ తేల్చి చెప్పింది. కర్ణాటక, తెలంగాణ, రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది ఎకరాలకు సాగు నీరందించే తుంగభద్ర జలాశయం నిండుగా ఉన్న సమయంలో 19వ నెంబరు గేటు ఇటీవలే కొట్టుకుపోయింది. అప్రమత్తమైన ప్రభుత్వం గేట్ల రూపకల్పన నిపుణుడు నాగినేని కన్నయ్య నాయుడు ఆధ్వర్యంలో ఇంజనీర్ల బృందం కొట్టుకుపోయిన క్రస్ట్ గేట్ స్థానంలో స్టాప్ లాగ్ గేటు బిగించి నీటి వృథాను అరికట్టింది.

ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి, వందల, వేల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టుల నిర్వహణకు ప్రభుత్వాలు నిధులు సక్రమంగా, సకాలంలో విడుదల చేయనందున నిర్వహణ పనులు చేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. ఫలితంగా నిర్వహణా లోపం వల్ల తరచూ గేట్లు కొట్టుకుపోయి జలాశయాల్లోంచి అత్యంత విలువైన నీరు సముద్రం పాలై, ప్రాజెక్టు పరిధిలోని లక్షల ఎకరాలు సాగుకు నోచుకోని పరిస్థితి దాపురిస్తోంది. డ్రిప్ పథకాన్ని ఉపయోగించుకుని పాతతరం నాటి జలాశయ ప్రాజెక్టుల ఆధునికీకరణ, అవసరమైన జలాశయాల మరమ్మత్తులు చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద కాకుండా ప్రాజెక్టు స్థాయిని బట్టి ప్రాజెక్టు భద్రత, నిర్వహణ కోసం విధిగా నిధులు కేటాయించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. తాగునీరు, సాగునీరు, జలవిద్యుత్, వరదల రక్షణ, నానాటికీ పెరుగుతున్న నీటి డిమాండ్‌ను తీర్చడంలో బహుముఖ పాత్ర పోషిస్తున్న జలాశయాల రక్షణకు, నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం తమ ప్రథమ బాధ్యత అని ప్రభుత్వాలు గుర్తెరగాలి.



# వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం

❖ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించండి ❖ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు-సూర్య వాస్తవం, ఆగస్టు 27 :** పేద పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం పై నమ్మకంతో వారి పిల్లలను వసతి గృహాల సంరక్షణలో ఉంచడం జరుగుతుందని అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యం పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, బిసి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ, వసతి గృహాల జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్స్, అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ లతో వసతి గృహాల నిర్వహణ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పేద పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వం పై నమ్మకంతో వసతి గృహాల సంరక్షణలో వారి పిల్లలను ఉంచడం జరుగుతుందని అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యం పై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మరింత బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ప్రతి నెలా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, పి హెచ్ సి పరిధిలోని బాలికలు వసతి గృహాలను మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు తరచుగా పరిశీలించి బాలికలకు అవసరమైన వైద్య సేవలు అందించి వారి సందేహాలను నివృత్తి చేయాలని ఆ దిశగా వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరుని అందించేలా తాగునీటి ట్యాంకర్లను పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకొని శుభ్రం చేయించాలన్నారు. వసతి గృహాల వద్ద రాత్రి వేళల్లో భద్రతకు సంబంధించి రెసిడెన్షియల్ హాస్టల్స్ లో ప్రతిరోజు రాత్రి ఇద్దరు టీచర్లు ఉండడం జరుగుతుందని గురుకుల పాఠశాలల అధికారి కలెక్టర్ కు వివరించారు. బీసీ వసతి గృహాలకు సంబంధించి సంబంధిత వార్డెన్లు రాత్రి 9:30 వరకు వసతి గృహంలోనే ఉండడం జరుగుతుందని బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కలెక్టర్ కి వివరించారు..

వసతి గృహాలలో పిల్లల భద్రతకు సంబంధించి నిర్లక్ష్యానికి తావివ్వరాదని అన్ని వసతి గృహాలలో వార్డెన్ లు రాత్రిపూట ఎంతవరకు ఉన్నది నిర్ధారించేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. వార్డెన్ లతో పాటు అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు విధిగా వారానికి నాలుగు హాస్టల్స్ ను తనిఖీ చేసి నెలలో 12 హాస్టల్స్ విధిగా పరిశీలించాలన్నారు. పరిశీలనలో భాగంగా రిజిస్టర్ల నిర్వహణ, విద్యార్థుల వైద్య పరీక్షలు చేస్తున్నది లేనిది నిర్ధారించుకోవాలని, బాలికల వసతి గృహాలలో బాలికల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవాలని, వసతి గృహాలలో గతంలో ఉన్న పిల్లలు డ్రాప్ అయినట్లయితే అందుకు గల కారణాలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. వసతి గృహాల కు నిర్వహణ, సంబంధిత అంశాలకు సంబంధించి అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ల దృష్టికి వచ్చినట్లయితే జిల్లా అధికారికి సమాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో భాగంగా వసతి గృహాల నిర్వహణలో ప్రొవిజన్స్ అన్ని టెండర్ల మేరకు వసతిగృహాలకు అందడం జరుగుతుందని, కూరగాయలు, కోడిగుడ్లు, పాలు తదితర వస్తువులను వసతి గృహాలను బట్టి కొన్ని టెండర్ల ద్వారా కొన్ని వార్డెన్ల లు తీసుకురావడం జరుగుతుందని కలెక్టర్ కు వివరించారు. రామకుప్పం మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎత్తులో నిర్మించడం, సరైన రోడ్డు సౌకర్యం లేని కారణంగా ప్రొవిజన్స్, గ్యాస్ ను తీసుకొని వచ్చేందుకు చాలా అసౌకర్యంగా ఉందదని వెండార్స్ తెలుపుతున్నారని ప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా.. రోడ్డు సౌకర్యం నిమిత్తం సిసి రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిత్తూరులో 250 మంది ఉండే బాలికల వసతి గృహానికి బోరు కలదని, పైపులైను సౌకర్యం కల్పించి నీటి ఎద్దడిని తీర్చాలని వార్డెన్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఈ అంశానికి సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టేలా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సాంఘీక సంక్షేమ శాఖ కింద 41 ప్రీ మెట్రిక్, 16 పోస్ట్ మెట్రిక్ ఉన్న హాస్టళ్లలో 3,199 విద్యార్థులు, బిసి వెల్ఫేర్ శాఖ కింద 25 ప్రీ మెట్రిక్, 13 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 2,381, గిరిజన సంశక్షేమ శాఖ కింద ఒక ప్రీ మెట్రిక్, 2 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 221 విద్యార్థులు కలరని జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కలెక్టర్ కు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల డిసిటిఓ పద్మజ, బీసీ, ట్రైబల్, మైనారిటీ వెల్ఫేర్ అధికారులు రబ్బానీ భాష, మూర్తి, చిన్నారెడ్డి సంబంధిత అధికారులు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## చిత్తూరులో తెలుగు భాష దినోత్సవ వేడుకలు

**చిత్తూరు, సూర్యా వాస్తవం:** దేశ భాషల యందు తెలుగు లెస్స అని డీఈవో దేవరాజు, జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు కటమంచి బాలకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం చిత్తూరు నగరంలోని మ్యాంగో భవన్లో ముందస్తు తెలుగు భాష దినోత్సవ వేడుకలను రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషకు ప్రపంచ దేశాలలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు.




తెలుగు భాషను మరింత అభివృద్ధి పరచి ప్రావీ ణ్యతను పెంపొం దించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఏడాది జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం వైభవంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం పలువురు కవులు వారి పాండిత్య ప్రదర్శన చేపట్టారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కవులను ఘనంగా దృశ్యాలువ కప్పి జ్ఞాపికను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రచయితల సంఘం సభ్యులు, కవులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

**చిత్తూరు-సూర్య వాస్తవం:** ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సేల్స్ మాన్ సూపర్వైజర్, సెక్యూరిటీ గార్డ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ 2 నెలల జీతాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం ప్రభుత్వమే బ్రాందీ షాపులను నిర్వహించేది బ్రాందీ షాపులను నిర్వహించడానికి సేల్స్ మాన్, సూపర్వైజర్, సెక్యూరిటీ సిబ్బంది ని నియమించుకోవడం జరిగింది గత 5 సంవత్సరాలుగా వారు విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఖజానానికి ఆదాయం రాబడుతు బ్రాందీ షాపుల్లో పనిచేస్తు దీనిపై ఆధారపడి ప్రభుత్వం ఇచ్చే నెలసరి సంపాదనతో వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. కొంతమేరకు చదువుకొని ఎలాంటి ఉద్యోగం రాక తమ కుటుంబాలను పోషించుకోవడానికి చివరకు బ్రాందీ




షాపుల్లో పనిచేస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా బ్రాందీ ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో సుమారు 15 వేల మంది పనిచేస్తున్న సిబ్బందిపై ఆధారపడి జీవిస్తున్న వారు 15000 మంది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం క్రాంతి షాపులో పనిచేస్తున్న సిబ్బంది రైతులు కల్పిస్తామని అమలుకు నోచుకోలేదు నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుత అధికారులు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది బాధలను అర్థం చేసుకొని దృక్పథంతో ఆలోచించి ఆలోచించి ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సేల్స్ మాన్ సూపర్వైజర్ సెక్యూరిటీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగ్ లో ఉన్న 2 నెలల జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు డివిజన్ పరిధిలోని రూరల్ పరిధిలోని విజయ చక్రవర్తి, అశోక్, ఉమాపతి, రాజా వెంకటేష్ తిరుమల ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్‌కు భద్రత పెంపు




**హైదరాబాద్ -సూర్య వాస్తవం:** హైడ్రా కమిషనర్ రంగనాథ్కు ప్రభుత్వం భద్రత పెంచింది. హైదరాబాద్ మధురానగర్ లోని ఆయన ఇంటి వద్ద ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసింది. రంగనాథ్కు ముప్పు పొంచి ఉందన్న సమాచారంతోనే భద్రత పెంచినట్లు తెలుస్తోంది. కాగా నగరంలోని చెరువులు, నాలాలు, కుంటల్లో అక్రమ కట్టడాలను కూల్చివేయడంలో రంగనాథ్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ఆయన నివాసం వద్ద సెక్యూరిటీ పెంచినట్లు సమాచారం.

## మొగిలి ఘాట్ ప్రమాదంలో 14 మందికి గాయాలు



**బంగారుపాళ్యం-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం,బంగారు పాలెం మండలం, మొగిలి ఘాటు వద్ద ఈచర్ వాహనం, సుమో ఢీకొని 14 మందికి గాయాలు తగిలాయి.అనంతపురం నుండి కాణిపాకం వినాయక స్వామి దేవస్థానానికి దర్శనానికి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సుమోను ఈచర్ వాహనం వెనుక వైపు నుండి ఢీకొట్టడంతో 14 మందికి స్వల్ప గాయాలు తగిలాయి.తాము అనంతపురం నుండి సోమవారం రాత్రి 11 గంటలకు బయలుదేరినట్లు క్షతగాత్రులు తెలిపారు.హుటాహుటిన బంగారుపాళ్యం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని బంగారు పాల్యం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.బంగారుపాళ్యం పోలీసుల విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కుప్పంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు రైతులకు ఓ వరం

### - ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గానికి కృషి విజ్ఞాన కేంద్రం రావడం కుప్పం రైతులకు వరం లాంటిదని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులకు ఆధునిక సేద్యంతో అధిక దిగుబడులు సాధించేందుకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని కుప్పం రైతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకువచ్చారని, ఈ కేంద్రం ద్వారా నూతన పరికారాలతో వ్యవసాయాన్ని ఎలా చేయాలన్న దానిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కేంద్రీయ విద్యాలయాన్ని కుప్పంకు తీసుకొస్తున్నట్లు చెప్పారు. 2019లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కార్గో ఎయిర్పోర్ట్ కు స్థలాన్ని ఎంపిక చేసిందని అయితే గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఎయిర్పోర్ట్ అభివృద్ధికి ఒక ఇటుక కూడా వేయలేదని మండిపడ్డారు. అప్పట్లో కార్గో ఎయిర్పోర్ట్ కు 500 ఎకరాలను సేకరించామని, ఎన్డీఏ ప్రభుత్వం సహకారంతో 1100 ఎకరాల్లో డొమెస్టిక్ ఎయిర్ పోర్ట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎయిర్పోర్ట్ రావడంతో పరిశ్రమలు వస్తాయని ఆ పరిశ్రమల్లో స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందన్నారు. కుప్పం నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువత కోసం 2 వేల ఎకరాలలో పరిశ్రమ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 500 ఎకరాల్లో మెగా ఫుడ్ పార్కు, 500 ఎకరాల్లో ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్ క్లస్టర్, మరో 500 ఎకరాల్లో స్పెషల్ ఎకనామిక్ జోన్, మిగిలిన 500 ఎకరాలు పలు పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడి ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేయనున్నట్లు చెప్పారు. 30 నుంచి 40 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని, ఆయన చేసే అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. జమీందారు కుటుంబంకులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్ మునిరత్నం గారు , కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ గారు , తహసీల్దార్ చిట్టిబాబు, ఎంపీడీవో సాయి లహరి, కుప్పం మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజలు, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి




**చిత్తూరు-సూర్యా వాస్తవం:** ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరాహార దీక్షలో భాగంగా చిత్తూరు నగరంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కనీసం విద్యార్థులకు మరుగుదొడ్లు గాని స్నానపు గదులుగాని లేనటువంటి పరిస్థితి జిల్లాలో నెలకొంది అన్నారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 100కు పైగా ప్రభుత్వ హాస్టల్స్ ఉంటే దాదాపు 70% హాస్టల్లో పాతబడినటివి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే విద్యార్థుల ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని హాస్టల్ విద్యార్థులకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ఎనిమిది నెలల నుంచి ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా హాస్టల్స్ లో పరిమితికి మించి ఎక్కువమంది విద్యార్థులు ఉంటున్నారు ఉదాహరణకు పలమనేరు పట్టణంలోని బీసీ హాస్టల్లో 260 మంది విద్యార్థులకు పైగా కేవలం 8 గదులలో మాత్రమే ఉంటున్నారని తక్షణమే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అనుగుణంగా హాస్టల్ గదులు పెంచాలని విజ్ఞప్తి చేశారు.. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ లో పనిచేస్తున్న ట్యూటర్లకు గత సంవత్సరం నుంచి జీతాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందలేదని తక్షణమే జీతాలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న వార్డెన్ ట్యూటర్ అటెండర్ కమాటి కుక్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థులను పెంచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. డిగ్రీ అడ్మిషన్లు ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని తెలిపారు ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల జూనియర్ డిగ్రీ కేజీబీవీపీ గురుకుల మోడల్ స్కూల్లో విశ్వ విద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర సిబ్బంది పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. విద్యార్థులకు పెద్దపీట వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం జిల్లా నాయకులు, షేక్ బాబు, బాలాజీ,రిషి విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయండి

### - జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్



**ఐరాల-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని,సెప్టెంబర్ 07 నుండి 27 వరకు అంగరంగ వైభవంగా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక బ్రహ్మోత్సవాల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ తెలియజేశారు.ప్రతి భక్తుడు సంతృప్తిగా దర్శనం చేసుకుని తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ అర్చకులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉభయదారులు సమిష్టిగా, సాంప్రదాయ బద్ధంగా బ్రహ్మోత్సవ నిర్వహణకు కంకణబద్ధులు కావాలని తెలిపారు. పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని,దాదాపు 450 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లునిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ,సి సి టి వి లతో శాంతి భద్రతల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.కాణిపాకం వెళ్లే రోడ్డు మార్గాలు, స్వామి వారి రథం తిరిగే మార్గాలకు అవసరమైన మేర రిపేర్ లు చేసి సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను, యాత్రికుల సౌకర్యార్థం ప్రాథమిక తాత్కాలిక వైద్యశాల ఏర్పాటు చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ ను, దేవస్థాన పరిసర ప్రాంతాలను, రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిపిఓను ఆదేశించారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్ టి సి అధికారులను, ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అగ్నిమాపక శాఖ అధికారులను, కార్యక్రమ ఏర్పాట్లు, బ్రహ్మోత్సవ వివరాలను భక్తులకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్, అదనంగా జెనెరేటర్ లను ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను, ఆలయాల పరిసరాలలో సి సి కెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి శాంతిభద్రతల పర్యవేక్షించాలని పోలీస్ శాఖను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీఎస్పీ సాయినాథ్, ఎక్సైజ్ శాఖ అధికారి ఆయిషా బేగం, ఏఈఓ లు రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, ధనుంజయ్, హరి మాధవరెడ్డి,కృష్ణారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉభయ దారుల సంఘం అధ్యక్షులు ఈశ్వర్ బాబు మాజీ చైర్మన్ మణి నాయుడు సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కంచర్లచే నూతన బస్సు సర్వీసు ప్రారంభం



**కుప్పం-సూర్య వాస్తవం:** కుప్పం నియోజకవర్గ పరిధిలోని కంగుంది పంచాయతీకి చెందిన పాలారు, గిడ్డేగానిపెంట, అంబాపురం, గ్రామాలకు కొత్త ఆర్టీసీ బస్ సర్వీసు ను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం ప్రారంభించారు. కుప్పం మండలం, కంగుంది పంచాయితీ రాములుగుట్ట, అంబాపురం, గిడ్డేగానిపెంట గ్రామాల ప్రజలు వినతి మేరకు ఈ బస్ సర్వీసు ప్రారంభించారు. అనంతరం స్థానిక గ్రామ రైతుల భూ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తో పాటు కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ పి ఎస్ మునిరత్నం, కడా పీడీ వికాస్ మర్మత్ మరియు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పంటి నొప్పికి తుంటి మీద తన్నినట్లుంది
# చంద్ర బాబు పాలనా తీరు

### : డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



పంటి నొప్పికి తుంటి మీద తన్నినట్లుంది చంద్ర బాబు ప్రభుత్వ పాలనా తీరు. రాష్ట్రంలో 37,000 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి.ఇందులో 20 వేల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 10 నుంచి 20 మధ్య వుందన్నారు. 4992 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య10లోపు ఉన్నాయని 501 పాఠశాలల్లో 1 విద్యార్థి మాత్రమే వున్నా రాన్నారు. రాష్ట్రం లో 12 వేల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే వున్నారనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గేందుకు కారణం జగన్ ప్రభుత్వం 2022 జూన్10 న జారీచేసిన జీవో117. ఈ జీవో ప్రకారం ప్రాథమిక పాఠశాలల నుండి 3,4,5 తరగతులను విడగొట్టి సమీపంలో వున్న ప్రాథమికోన్నత,లేదా ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం జరిగిందన్నారు.ప్రాథమిక పాఠశాలల్లో కేవలం 1,2 తరగతుల విద్యార్థులే వుంటారనీ దీనివలన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు.జీవో 117ను రద్దు చేయాలని కాంగ్రెస్, వామపక్ష పార్టీలతో పాటు టిడిపి కూడా డిమాండ్ చేసిందనీ టిడిపి అధికారంలోకి వచ్చింది. ఆ జీవోను రద్దు చేయక పోగా 10 లోపు విద్యార్థులు వున్న పాఠశాలలను మూసివేయాలని నిర్ణయించడం శోచనీయమన్నారు.ఆ ప్రకారం అయితే రాష్ట్ర వ్యాప్తంగా 4,992 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతబడుతాయనీ ఈ చర్య విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకం.చంద్రబాబు ప్రభుత్వం వెంటనే 20 లోపు విద్యార్థులు వుండే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలన్నారు. జీవో 117ను రద్దు చేసి 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లో నే కొనసాగించాలనీ తెలిపారు.

## శివాలయంలో మృత్యుంజయ హోమం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పట్టణంలోని అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఆరుద్రనక్షత్రం సందర్భంగా మృత్యుంజయ హోమం నిర్వహిస్తున్నామని ఈవో అండ్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు పేర్కొన్నారు. కావున ఆసక్తి ఉన్న భక్తులు ఈ హోమాలు చేయించుకొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలని సూచించారు.

## ఘనంగా ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పట్టణంలో కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెన్నా నది ఒడ్డున గల విశ్వ ప్రేమ వృద్ధ శరణాలయం నందు మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మాజీ ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాజారాం రెడ్డి, ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు శేఖర్ యాదవ్, జిల్లా జెసిఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని పూజించిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక శ్రీకృష్ణాలయంలో మంగళవారం కృష్ణాష్టమి సందర్భంగా వైఎస్ఆర్సిపి బిసిసెల్ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు ఆర్.రమేష్ యాదవ్ శ్రీకృష్ణుని ప్రత్యే కంగా పూజించారు. శ్రీకృష్ణాలయయాదవ సేవాసంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికి శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం పొందారు.

# కేజీబీవీలో చైల్డ్ హెల్ప్ లైన్ వ్యాసరచన పోటీలు

### -పియంకెవివై పై అవగాహన
### - ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి



**దువ్వూరు, సూర్య వాస్తవం :**
స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మహిళా హెల్ప్ లైన్ 181వంటి కార్యక్రమాలపై విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ దువ్వూరు సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారము కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వ్యాసరచన పోటీలు నిర్వహించగా మొదటి బహుమతి ఎస్. షఫీయా, రెండో బహుమతి టి. నాగ లోహిత, మూడవ బహుమతి జె. కీర్తన గెలుపొందారని వరలక్ష్మి తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం స్కిల్ డెవలప్మెంట్ పథకంలో భాగంగా ప్రధానమంత్రి కౌశిక్ వికాస్ యోజన పథకం గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్



వరలక్ష్మి మాట్లాడుతూ... నిరుద్యోగ యువత కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పథకం ప్రవేశొ ఎట్టారని తెలిపారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం భారతీయ యువతకు మెరుగైన జీవనోపాధి పొందడంలో సహాయపడే పరిశ్రమ సంబంధిత నైపుణ్య శిక్షణ పొందేలా చేయడం జరుగు తుం దన్నారు. 18 సంవత్సరాల పైబడిన వారు 10వ తరగతి ఉత్తీర్ణులై నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడంతో పాటు శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుంది అనిఆమె తెలిపారు. ఈ సర్టిఫికెట్ భారత దేశంలో ఎక్కడైనా చెల్లుబాటు అవుతుందని ఆమె సూచించారు.శిక్షణకు హాజరైన వారికి దాదాపు 40 శాఖల్లో శిక్షణ ఇవ్వడం జరుగు తుంది అని తెలిపారు. ఈ శిక్షణ పొందిన వారికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగం వచ్చేంతవరకు వారికి అండగా ఉంటుందని, మరియు రుణ సౌకర్యం కల్పిస్తారని సూచించారు.ఈ శిక్షణ పిఎంకె వివై అధికారిక వెబ్ సైట్ ద్వారా యువత రిజిస్ట్రేషన్ చేసుకొని ఆన్లైన్ ద్వారా పొందవలసి ఉంటుందని తెలిపారు. కనుక 10వ తరగతి చదివి 18 సంవత్సరాల వయస్సు పైబడిన వారు యువత ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని వరలక్ష్మి సూచించారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల ఉపాధ్యాయురాలు ,పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఉద్యాన సాగులో సాంకేతిక జోడింపు అవసరం

**అన్నమయ్య జిల్లా ,(రైల్వేకోడూరు సూర్య వాస్తవం):**
ఉద్యానసాగులో సాంకేతిక జోడింపు అవసరమని డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవర్సిటీ ఇంచార్జి వీసీ డాక్టర్ కె గోపాల్ పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ ఆధ్వర్యంలో సాంకేతిక అంశాల ద్వారా సుస్థిర ఉద్యాన సాగు అంశంపై నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఆన్లైన్ ద్వారా మిశ్రమ అభ్యాసన జిప్రక్రియలో బాగంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులలో భాగంగా అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ విద్యార్థులకు తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆన్లైన్ ద్వారా ప్రసంగించిన వీసీ డాక్టర్ కే.గోపాల్ ఉద్యాన విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని పిలుపు నిచ్చారు. మిశ్రమ అభ్యాసన ప్రక్రియ ద్వారా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు విద్యార్థులకు ఉపయోగకరమన్నారు.యూనివర్సిటీ పీజీ డీన్ డాక్టర్ ఎస్ సూర్యకుమారి ప్రసంగంలో



నూతన సాంకేతిక పద్ధతుల ఆవశ్యకత వివరించారు. మిశ్రమ అభ్యాసన ప్రక్రియ ద్వారా విద్యార్థులకు విజ్ఞానం లభిస్తుందన్నారు.

కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్ ప్రసంగంలో ఉద్యాన సాగులో వస్తున్న మార్పులపట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. కూరగాయల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ సయ్యద్ సదరున్నీషా రక్షిత పద్ధతుల్లో కూరగాయల సాగులో మెలకువలను వివరించారు. కార్యక్రమంలో ఐసీఏఆర్ – భారత వ్యవసాయ గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సుదీప్ మర్వా, రిజిస్ట్రార్ డాక్టర్ బి.శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ ప్రదీప్కుమార్, క్రాంతిరేఖ, డాక్టర్ శశికళ ప్రసంగించారు.

# మేయర్ నివాసం ముట్టడి

### - చెత్త వేసి నిరసన తెలిపిన టీడీపీ శ్రేణులు
### - తీవ్ర ఉద్రిక్తత.. పోలీసుల మోహరింపు ఇరు వర్గాలను పంపించిన వైనం
### చిన్నచౌక్ పోలీసు స్టేషన్ ఎదుట మేయర్ సురేష్ బాబు ధర్నా

**కడప బ్యూరో, సూర్యవాస్తవం :**
కడప నగరంలో చెత్త సేకరణ చేయకుండా చెత్త పన్ను వసూలు చేస్తే మేయర్, కార్పొరేటర్ల ఇంటిపై చెత్త వేసి నిరసన తెలుపు తామని నాలుగు రోజుల కిందట కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి విలేకరుల సమావేశం పెట్టి మరీ హెచ్చరించిన నేపథ్యంలో మంగళవారం మేయర్ సురేష్ బాబు నివాసాన్ని తెలుగుదేశం కార్యకర్తలు ముట్టడించి తమ వెంట తీసుకువచ్చిన చెత్తను ఆయన ఇంటి ముందర వేసి నిరసన తెలిపారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ ఆధ్వర్యంలో దాదాపు వంద మందికి పైగా టీడీపీ కార్యకర్తలు ఐదవ డివిజన్ చిన్న చౌక్ లోని మానస కళ్యాణ మండపం సందులో ఉన్న మేయర్ సురేష్ బాబు నివాసాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాలతిన్ కవర్లు, చెత్తబుట్టలలో తమ వెంట తెచ్చిన చెత్తను వేసి నిరసన తెలిపారు. మేయర్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నగరంలో పారిశుధ్యం లోపించి ఎంతో మంది రోగాల బారిన పడుతున్నా కూడా మేయర్, అధికా రులు, కార్పొరేటర్లు ఏమాత్రం చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తూ చెత్త సేకరణకు మంగళం పాడారని వారు ఆరోపించారు. పైగా చెత్త సేకరణ ఆటోలను కూడా నిలిపేసి చెత్త సేకరణ చేయకుండా చెత్త పన్ను వసూలు చేయడం దుర్మార్గమన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మేయర్ కార్పొరేటర్లు ఘోరంగా వైఫల్యం చెందారని, డ్రైనేజీ కాలువల్లో కూడా పూడిక తీయక పోవడంతో నీరు రోడ్లపైకి వచ్చి చేరి దోమల వ్యాప్తి ప్రబలడంతో



ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వారు ఆరోపించారు.

ఆ సమయంలో నివాసంలో మేయర్ కుటుంబ సభ్యులు లేకపోవడంతో ఒకింత ఉద్రిక్తత పరిస్థితులు లేకున్నా, మేయర్ ఇంటిపై చెత్త వేశారని తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, కార్పొరేటర్లు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అప్పటికే చిన్న చౌక్ ఎస్ఐ లు రాజరాజేశ్వర్ రెడ్డి, రవి కుమార్, పోలీస్ సిబ్బంది మేయర్ నివాసానికి చేరుకుని టిడిపి కార్యకర్తలను అక్కడి నుంచి పంపి వేసే ప్రయత్నం చేశారు. ఒక దశలో టీడీపీ కార్యకర్తలు వైసీపీ శ్రేణులు పరస్పరం వాగ్వివాదానికి దిగడంతో పోలీసులు అదుపు చేసి ఇరువర్గాలను పంపివేశారు. కాగా తన ఇంటి ఎదుట చెత్త వేసిన టీడీపీ శ్రేణులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మేయర్ సురేష్బాబు, వైసీపీ శ్రేణులు చిన్నచౌకు పోలీసు స్టేషన్ ఎదుట బైటాయించి ధర్నా నిర్వహించారు.

**ఎమ్మెల్యే మాధవి రెడ్డి నివాసాన్ని ముట్టడిస్తాం: వైసీపీ శ్రేణులు**

తాము కూడా ఎమ్మెల్యే మాధవి రెడ్డి నివాసాన్ని ముట్టడిస్తామని వైసిపి శ్రేణులు, కార్పొరేటర్లు హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న కడప నగరంలో రెచ్చగొట్టే రాజకీయాలు చేయొద్దని వారు హితోపలికారు. కాగా మేయర్ నివాసం పై చెత్త వేసిన వారిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ఉపక్రమించారు.



## ఘనంగా అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- 300 వందల మంది పేదలకు అన్నదాన కార్యక్రమం**



**మైదుకూరు, సూర్య వాస్తవం:** మైదుకూరులోని వైసిపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సేవా దళ్ ప్రెసిడెంట్ యువ నాయకుడు రాచమల్లు రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలోకడప పార్లమెంటు సభ్యులు వై.ఎస్.అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మైదుకూరు పట్టణంలోని నంద్యాల రోడ్డు దస్తగిరి పేటలో వై.ఎస్. అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా 300 వందల మంది పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం భూమాయపల్లి నందు"అమ్మశరణాలయం"లో వై.ఎస్. అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా వృద్దులకు దుపట్ల పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది. మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండల కేంద్రంలోని "పునీత్ లారెన్స్" అనాధ శరణాలయంలో వై.ఎస్. అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం,వృద్ధులకు విందు భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

## పెనుకొండ సబ్‌కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్ ..



**శ్రీ సత్య సాయి జిల్లా, (సూర్య వాస్తవం):** మౌర్య భరద్వాజ్‌ను పెనుకొండ సబ్‌కలెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్వగ్రామం అనకాపల్లి జిల్లా నర్సీపట్నం. 2014 ఎన్‌ఐటీ వరంగల్‌లో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. మొదట బెంగళూరు లోని సాన్‌డిస్క్‌లో ఐటీ ఉద్యోగిగా విధులు నిర్వహించారు. 2016లో మొదటిసారి యూపీఎస్‌కి సన్నద్ధం అవ్వాలని నిర్ణయించుకొని 2017లో మొదటి ప్రయత్నం చేశారు. ఐదో ప్రయత్నంలో 28వ ర్యాంకు సాధించారు. పెనుకొండ సబ్‌కలెక్టర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఉచిత గోవింద నామాల పత్రికల పంపిణీ పంపిణీ



**అనంతపురం, (సూర్య వాస్తవం):** తిరుమలలో ఉచితంగా గోవింద నామాల పత్రికలను అనంతపురం కు చెందిన ఆళ్లగడ్డ రాము మంగళవారం పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన అనంతపురంలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గోవిందా అంటే ఆ శ్రీనివాసులు కటాక్షం అందరి పైనా లభిస్తుంది అని, అలాంటిది తిరుమలలో గోవింద నామాల పత్రికలను దాదాపు 10 వెలకు పైగా శ్రీవారి సేవకులచే మాడవీధులలో ఉచితంగా పంచామన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాల గురించి పశువుల రైతులకు అవగాహన కార్యక్రమం



**హిందూపురం రూరల్ , (సూర్య వాస్తవం),ఆగస్టు 27:**

బేవినాహల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చుట్టుప్రక్క ప్రాంతాల పాడి పశువుల రైతులకు, జాతీయ పశు వ్యాధి నియంత్రణ పతకం కింద, పశు సంవర్తక శాఖ తరపున బేవినహల్లి గ్రామ రైతు సేవా కేంద్రం సహాయకుడు షైక్ అబ్దుల్ రహీమ్ "గాలికుంటు వ్యాధి టీకాల ప్రాముఖ్యత మరియు వ్యాధి లక్షణాలు " గురించి వివరంగా అవగాహన కల్పిస్తూ గురువారం 29/8/24 న బేవినాహల్లి గ్రామ సచివాలయం ప్రాంగణంలో ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు. వే యుచున్నామని రైతులు 4 నెలల దూడల నుండి పెద్ద పశువుల వరకు టీకాలు వేయించి కుంటుతూ నడవడం, నోటినుండి చోంగ కారడం ముక్కులోంచి స్రవాలు రావడం, ఈసుకుపోవడం దూడల మరణాలు, కొద్దిపాటి ఎండకు రోప్పడం, పాలు తగ్గడం తీవ్రమైన జ్వరాలు మొదలగు వ్యాధి లక్షణాల నుండి కాపాడుకోవాలని పంచాయతీలో సుమారు 580 పాడి పశువులు మరియు 5500 సన్నజీవాలు ఉన్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మీ తీరు మారకపోతే చర్యలు తీసుకుంటా...

**- లేపాక్షి ఎంజేపీ హాస్టల్ సిబ్బందిపై మంత్రి సవిత ఫైర్**
**- హాస్టల్ లో మంత్రి ఆకస్మిక తనిఖీలు**
**- విద్యార్థులకు మంత్రి సవిత సూచన**



**శ్రీ సత్యసాయి జిల్లా, సూర్య వాస్తవం:**

మీ ఇళ్లల్లో పిల్లలను అపరిశుభ్రమైన వాతావరణంలో పెంచుతారా...పురుగుల అన్నం పెడతారా..? మీ తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటానని లేపాక్షి ఎంజేపీ బీసీ సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ పారిశుధ్య సిబ్బంది, వార్డెన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత హెచ్చరించారు. సత్యసాయి జిల్లా హిందూపురంలోని లేపాక్షి ఎంజేపీ బీసీ సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ మంత్రి సవిత సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ అంతా కలియ తిరిగారు. అన్ని గదులను, బాత్ రూమ్ లను మంత్రి పరిశీలించారు. బాత్ రూమ్ లకు డోర్లతో పాటు విద్యుత్ సదుపాయం లేకపోవడంపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. బాత్ రూమ్ లు చుట్టు పక్కల అపరిశుభ్ర వాతావరణం ఉండడం పైనా పారిశుధ్య సిబ్బందిపై మంత్రి ఫైర్ అయ్యారు. తాగునీటి ట్యాంకులు కూడా అపరిశుభ్రంగా ఉండడంపైనా మండిపడ్డారు. మీ ఇళ్లల్లో ఇలాగే ఉంచుతారా... మీ పిల్లలను ఇలాగే పెంచుతున్నారా ? అంటూ పారిశుద్ధ్య సిబ్బందిని నిలదీశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వార్డెన్ కు మంత్రి ఆదేశించారు. హాస్టల్ లో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలన్నారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలని, ఎప్పటికప్పుడు వేడి ఆహారం వండి పెట్టాలని వార్డెన్ కు స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యార్థులకు జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలున్నప్పుడు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. బయట ఆహారాన్ని హాస్టల్ లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దన్నారు. విద్యార్థులను ఇంట్లో పిల్లల మాదిరిగా చూసుకోవాలని వార్డెన్ కు స్పష్టంచేశారు.






**గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయండి ...**

అనంతరం మంత్రి సవిత స్టోర్ రూమ్ ను పరిశీలించారు. స్టోర్ రూమ్ లో రికార్డుల నిర్వహణ సరిగ్గా లేకపోవడంపై ఆమె అసహనం వ్యక్తంచేశారు. స్టాక్ రిజిస్టర్లలో సరుకుల వివరాలు చూపకపోవడంపై మండిపడ్డారు. ఇలాగేనా రికార్డులు నిర్వహించేదని వార్డెన్ పై మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. బియ్యం బస్తాలను పరిశీలించగా పురుగులు ఉండడాన్ని మంత్రి గమనించారు. ఇటువంటి బియ్యాన్నా... పిల్లలకు వండి పెడుతున్నారు..? అని వార్డెన్ పై ఫైర్ అయ్యారు. మంచి బియ్యం తీసుకొచ్చి, విద్యార్థులకు వండిపెట్టాలని ఆదేశించారు. రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, స్టాక్ రిజిస్టర్లలో సరుకులు వివరాలు ఎప్పటికప్పుడు పొందుపర్చాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తరగతుల గదులతో పాటు విద్యార్థులు విశ్రాంతి తీసుకునే హాస్టల్ గదులను మంత్రి సవిత పరిశీలించారు. హాస్టల్ గదుల్లో విద్యుత్ సదుపాయంతో పాటు ఫ్యాన్లు లేకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గాలి, వెలుతురు లేకుండా విద్యార్థులు ఎలా పడుకుంటారని వార్డెన్ ను నిలదీశారు. తక్షణమే గదుల్లో ఫ్యాన్లు, విద్యుత్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు.

**భయంలేకుండా నాకు ఫిర్యాదు చేయండి**

తరగతి గదుల్లో ఉన్న విద్యార్థులతో మంత్రి సవిత మాట్లాడారు. భోజనం సరిగ్గా పెడుతున్నారా... చదువు బాగా చెబుతున్నారా..? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా తనతో చెప్పాలని విద్యార్థులకు మంత్రి సూచించారు. సమస్యలను స్వయంగా చెప్పలేకపోతో... తన ఫోన్ నెంబర్ కు కాల్ చెప్పాలని విద్యార్థులకు మంత్రి ఫోన్ నెంబర్ ఇచ్చారు. భయం లేకుండా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు.

## నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**నార్పల, సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా నూతన ఎస్పీని మంగళవారం సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ మర్యాదపూర్వకంగా కలిసింది. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా నూతన ఎస్పీ జగదీష్, అడిషనల్ ఎస్పీ రమణ మూర్తినీ కలసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసింది. అనంతరం శింగనమల నియోజకవర్గంలోని శాంతి భద్రతలపై చర్చించారు.

## కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలి



**నార్పల, సూర్య వాస్తవం:**

సత్యసాయి వాటర్ పంపిణీ విభాగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు వెంటనే వేతన బకాయిలు మంజూరు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. బి పప్పురు పంప్ హౌస్ వద్ద చేపట్టిన సమ్మె మంగ ళవారం 6 వ రోజుకు చేరుకుంది. పంప్ హౌస్ వద్ద కార్మికులు పచ్చిగడ్డి తింటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ సత్యసాయి బాబా కరువు జిల్లా ప్రజల దాహార్తి తీర్చడానికి ఏర్పాటు చేసిన పథకానికి ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడం దుర్మార్గం అన్నారు. గత ఆరు నెలలు వేతనాలు ఇవ్వకున్న పని చేశామన్నారు. పథకం మరమ్మతులు,వెళ్ళడానికి కూడా ఇబ్బందిగా మారడంతో సమ్మె చేస్తున్నామని తెలిపారు. ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న అధికారులు మాట్లాడక పోవడం బాధాకరమన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్మికులు నాగ భూషణ, అంకన్న, పుల్లనాయుడు, వెంకటరమణ, శరత్‌బాబు, శ్రీరాములు, చంద్రమోహన్, దనుంజయ, తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ ఎంపిక

**అన్నమయ్య జిల్లా (రైల్వే కోడూరు సూర్య వాస్తవం):**

రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి మండలాలు, రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా కమిటీ ఎన్నికల నిర్వహణ కోసం భారతీయ జనతా పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు. మంగళవారం గడ్డం చంగల్ రాజు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వే కోడూరు నియోజకవర్గ కన్వీనర్ గా తోట శ్రీనివాసులు, కో కన్వీనర్లుగా జయ ప్రకాష్ నారాయణ వర్మ, సాయం శ్రీధర్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు పరిహారంకు కృషి చేస్తా

**-ఉల్లికల్లు. ఉల్లికంటి పల్లి గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**నార్పల, సూర్య వాస్తవం:**

శింగనమల నియోజకవర్గంలోని శింగనమల మండలం ఉల్లికల్లు, ఉల్లికంటి పల్లి గ్రామాలలోని ప్రజలకు చాగల్లు రిజర్వాయర్ వల్ల ముంపుకు గురైన భూముల ప్రజలందరికీ నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హామీ ఇచ్చారు. మండల పరిధిలోని చాగల్లు రిజర్వాయర్ ముంపు గ్రామాలైన ఉల్లికల్లు. ఉల్లికంటి పల్లి గ్రామాలలో మంగళవారం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె చాగల్లు రిజర్వాయర్ వద్ద జల పూజ కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం ఉల్లికల్లు గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన విధంగా ఉల్లికల్లు గ్రామానికి ముంపు పరిహారం వచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. దశాబ్దం కాలం పాటు అనేక సంక్షేమ. అభివృద్ధి పనులకు గ్రామస్తులు దూరమయ్యారని అయితే తాను జిల్లా కలెక్టర్ తో పరిహారం వచ్చేంతవరకు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు గ్రామస్తులకు అందేలా మాట్లాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి

**- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశం**



**అనంతపురం, (సూర్య వాస్తవం):** జిల్లాలో ఉద్యోగుల బదిలీల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ బదిలీలు - 2024పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఉద్యోగుల బదిలీలు చేపట్టాలన్నారు. నిబంధనలను ఎక్కడా ఉల్లంఘించరాదని, ప్రభుత్వ నిబంధనలపై అవగాహన లేనివారు అవగాహన కల్పించుకోవాలన్నారు. రోజువారీగా ఆయా శాఖల అధికారులతో ఇంటరాక్ట్ అయి బదిలీల ప్రక్రియను చేపట్టాలని జేసికి సూచించారు. క్యాటగిరి వారిగా, సీనియారిటీ ప్రాతిపదికన ప్రొసీజర్ ప్రకారం బదిలీల ప్రక్రియను నిర్వహించాలన్నారు. వివరణాత్మకంగా పరిశీలన ఉండాలని, అన్ని ఖాళీలను ప్రదర్శించాలని, ఈ విషయమై సరైన అవగాహన, స్పష్టత ఉండాలన్నారు. ఆయా శాఖల అధికారులు అన్ని ప్రభుత్వ నిబంధనలను చదవాలని, ప్రతి ఒక్కరికి నమ్మకం కలిగించేలా బదిలీలు చేపట్టాలన్నారు. ఈ ప్రక్రియపై వచ్చే ప్రతి గ్రీవెన్స్ కి లిఖిత పూర్వకంగా జవాబు ఇవ్వాలన్నారు. క్యాడర్ వారిగా జాబితా తయారు చేయాలని, ఖాళీల వివరాలు ప్రదర్శించాలని, దానిపైన అబ్జెక్షన్స్ స్వీకరించాలని, ఈ ప్రక్రియలో మానవత్వం కోణాన్ని మర్చిపోరాదన్నారు. ఖాళీలను నోటీస్ బోర్డ్ లో అతికించాలని, ఉద్యోగుల వారీగా మెయిల్ ఐడికి పంపించాలన్నారు. ఉద్యోగుల బదిలీల ప్రక్రియను జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు.

- ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ జి. రామకృష్ణారెడ్డి, జడ్పీ సీఈవో ఓబులమ్మ, డిటిసి వీర్రాజు, డిపిఓ ప్రభాకర్ రావు, పరిశ్రమల శాఖ జిల్లా అధికారి జి.నాగరాజారావు, మైన్స్ డిడి నాగయ్య, పీఆర్ ఎస్ఈ కెవికెవి. ప్రసాద్, డీఎస్ఓ శోభారాణి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, కలెక్టరేట్ ఏవో జి.మారుతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు పక్కగా రీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి


**- రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాలలో ఫ్రీహోల్డ్ భూముల రీ వెరిఫికేషన్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**అన్నమయ్య జిల్లా ,సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మేరకు పక్కగా రీ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఫ్రీ హోల్డ్ భూముల రీ వెరిఫికేషన్ ప్రక్రియ అంశంపై మంగళవారం రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాలలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా పర్యటించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా మండలాలలో ఫ్రీ హోల్డ్ చేసిన భూములు ఎన్ని ఎకరాలు, పరిశీలన పూర్తి చేసినవి ఎన్ని, వాటిలో అనుమతించినవి, తిరస్క రించినవి ఎన్ని, అనుమతించిన వాటికి నిబంధనల





మేరకు పరిశీలన పూర్తి చేశారా, తిరస్కరిస్తే వాటికి గల కారణాలు సహేతుకంగా ఉన్నాయా, ప్రభుత్వ మార్గదర్శకాలు ఏం చెబుతున్నాయి తదితర అంశాలలో తాసిల్దారు, ఆర్ఐ, వీఆర్ఓ, మండల సర్వేయర్లను వివరాలు అడిగి తెలుసుకుని అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రామాపురం మండలంలో రాయచోటి-కడప హైవే పక్కన నీలకంతరావుపేట లో 110 ఎకరాలు, గువ్వల చెరువులో 45 ఎకరాలు ఫ్రీ హోల్డ్ చేసిన భూములు ఉన్నాయని, మొత్తం వందశాతం పరిశీలన పూర్తి చేశామని, మండలానికి మొత్తంగా 75 శాతం పరిశీలన పూర్తి చేసినట్లు ఇంచార్జ్ తాసిల్దారు కలెక్టర్కు వివరించారు. అలాగే లక్కిరెడ్డిపల్లె గ్రామంలో 487.71 ఎకరాలు ఫ్రీ హోల్డ్ భూములున్నాయని, మొత్తం వందశాతం పరిశీలన పూర్తి చేశామని, లక్కిరెడ్డి పల్లె మండలానికి మొత్తంగా 89.24శాతం పరిశీలన పూర్తి చేసినట్లు తాసిల్దారు కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా ఫ్రీ హోల్డ్ చేయబడిన లబ్ధిదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనలను పటిష్ఠంగా అమలు చేసి మిగిలిన ఫ్రీహోల్డ్ భూముల రీ వెరిఫికేషన్ ను కూడా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామాపురం ఇన్చార్జి ఎమ్మార్వో రామాంజనేయులు, లక్కిరెడ్డిపల్లె ఎమ్మార్వో లక్ష్మీ ప్రసన్న, ఆయా మండలాల ఆర్ఐలు, మండల, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



## మరుగుదొడ్ల ఫోటోల బాధ్యతల నుండి ఉపాధ్యాయులను తొలగించాలి

**- యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, షేక్ జాబీర్ డిమాండ్**

**రాయచోటి,సూర్య వాస్తవం:** ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు బోధనేతర పనులు రద్దుచేసి బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ప్రత్యేకించి మరుగుదొడ్ల ఫోటోల బాధ్యత నుండి తొలగించాలని యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, షేక్ జాబీర్ డిమాండ్ చేశారు. మంగళవారం అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారికి ఆయన చాంబర్లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంపై పోరాటాలు చేశామని పోరాటాల ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వం మరుగుదొడ్ల ఫోటోల బాధ్యత నుండి ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అయితే మరుగుదొడ్ల ఈ ఫోటోలు ఎస్.ఎం.సి. చైర్మన్, సభ్యులు, గ్రామ సచివాలయ అసిస్టెంట్ల చేత తీయించాలన్నారు. అయితే ప్రతిరోజు సాయంత్రం 3 గంటల నుండి 3.30 గంటల మధ్య పది అంశాలతో కూడిన గూగూల్ ఫామ్ పూర్తి చేసి ప్రధానోపాధ్యాయులు అప్లోడ్ చేయాలని చెప్పడం సబబు కాదన్నారు. ఎస్.ఎం.సి. సభ్యులు, సచివాలయ అసిస్టెంట్ ఫోటోలు తీయకపోతే ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాలని చెప్పారని, మరుగుదొడ్ల ఫోటోల బాధ్యత తగ్గిందని



భావిస్తున్న తరుణంలో మరింత భారాన్ని మోపుతూ ఉత్తర్వులు ఇవ్వడాన్ని యు.టి.యఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. కావున మరుగుదొడ్ల ఫోటోలకు సంబంధించి ఏరకమైన పనులు ఉపాధ్యాయులకు అప్పజెప్పరాదని తక్షణమే మరుగుదొడ్ల ఫోటోల పని రద్దు చేయాలని కోరారు. అన్ని రకాల బోధనేతర పనులను ఉపాధ్యాయుల నుండి తొలగించి వారిని బోధనకే పరిమితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేందర్ రెడ్డి, రాయచోటి మండల ప్రధాన కార్యదర్శి షేక్ హఫీజుల్లా, నాయకులు రాజబాబు, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పేలిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**పత్తికొండ టౌన్,( సూర్య వాస్తవం):** పత్తికొండ పట్టణంలోని స్థానిక టీచర్స్ కాలని లో ఉన్నా షిరిడీ సాయి స్కూల్ దగ్గర కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయిన సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ట్రాన్స్‌ఫార్మర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన సమీపంలోనే స్కూల్ ఉండటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. స్కూల్ పిల్లలు అప్పటికే ఇంటికీ వెళ్లిపోవడంతో ఏటువంటి అపాయం జరగలేదు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ఈ ట్రాన్స్ఫారంకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతున్నారు. ప్రహరీ గోడ కు సంబంధించి స్థానిక ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడు లేడని వారు వాపోయారు. ఇటువంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా చూడాలని విద్యుత్ అధికారులను స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఆకేపాటి



**సిద్దవటం, సూర్యవాస్తవం:** నేకనాపురం గ్రామంలో మంగళవారం నూతన వధూవరులను రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్రెడ్డి, రాజంపేట నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ నాయకులు మేడా మధుసూదన్ రెడ్డి లు ఆశీర్వదించారు. సిద్దవటం మండలంలోని నేకనాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీసీ నాయకుడు కుమార్ రెడ్డి కుమార్తె లక్ష్మిపత్రిమ వివాహ రిసెప్షన్ కు ఎమ్మెల్యే, మండల ఇన్చార్జిలు హాజరైయ్యారు. ఈసందర్భంగా వారు నూతన వధూ వరులైన లక్ష్మిప్రతిమ, మనోజ్ కుమార్ రెడ్డిలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు జి. చంద్రశేఖర్ రెడ్డి, రమాదేవి, సర్పంచ్లు ఈశ్వర్ రెడ్డి, రవిశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రైతువిభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, మైనార్టీసెల్ జిల్లా కార్యదర్శి వల్లిచాన్, శోభన్ రెడ్డి యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, మాజీ సర్పంచ్లు. కె.వి. సుబ్బయ్య, మేకపాటి సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, గోపాలస్వామి, ఎల్లారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి. వెంకటరమణ, నాయూబ్బాల్, శేఖర్రెడ్డి. అరవ నారాయణ రెడ్డి, లక్ష్మిరెడ్డి, సుబ్రమణ్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్షిక బడ్జెట్ సమావేశం



**వీరబల్లి, సూర్య వాస్తవం:** వీరబల్లె ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో హెచ్ డి ఎస్ వార్షిక బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న వీరబల్లె ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మంగళవారం వీరబల్లె మండల కేంద్రం లోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ డి ఎస్ వార్షిక బడ్జెట్ సమావేశంలో హాస్పిటల్ చైర్మన్ హోదాలో పాల్గొన్న ఎంపీపీ. రోగులకు మెరుగైన సేవలు అంది ంచాలని, హాస్పిటల్ పరిసరాలు శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణి, ఎంపీడీఓ రామ చంద్రారెడ్డి వైద్యాధికారిని మనీషా కల్పన, సిహెచ్ఓ సుధాకర్, యూడీసీ సుజిత్ , హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంటను ఆశించిన ఆకు నల్లి

**సిద్దవటం, సూర్యవాస్తవం:** వరి పంటలో అక్కడక్కడ ఆకు నల్లి ఆశించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి తెలిపారు. మండలంలోని వంతాటిపల్లి గ్రామంలో సాగు చేసిన వరి పంటను మంగళవారం వ్యవసాయాధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం వేడిగా ఉండటం వల్ల నల్లి వచ్చే ఆస్కారం ఎక్కువగా ఉందన్నారు. కనుక ప్రతి ఒక్క వరి పంట వేసిన రైతు క్రింద తెలిపిన విధంగా మందులను పిచికారి చేసుకోవాలన్నారు. వరి పంటకు నల్లి ఆశిస్తే ప్రొఫెనోపాస్ ఒక లీటర్ నీటికి 2 ఎంఎల్ చొప్పున లేదా ఓమైట్ మందును ఒక లీటర్ నీటికి 1 ఎంఎల్ చొప్పున పిచికారి చేసుకోవాలని ఆయన తెలిపారు.








## ఎమ్మెల్యే శ్యాం బాబును కలిసిన పత్తికొండ ముస్లిం మైనార్టీ పెద్దలు

**పత్తికొండ టౌన్, (సూర్య వాస్తవం):** పత్తికొండలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ ను పత్తికొండ ముస్లిం మైనార్టీ పెద్దలు శాలువా కప్పి పూలదండలతో సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ మాట్లాడుతూ... ముస్లిం మైనార్టీలకు టిడిపి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మైనార్టీ పెద్దలకు సెలవిచ్చారు. అలాగే టిడిపి ప్రభుత్వం చేస్తున్నటువంటి మైనార్టీల కొరకు ఇటువంటి సంక్షేమ ఫలాలైన అందరికీ అందేలా చేయడమే ధ్యేయమన్నారు. మన పత్తికొండలో ముస్లిం మైనార్టీల కొరకు ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తన దగ్గరికి వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ప్రతి ఒక్క పేద మైనార్టీ సోదరులందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందించడం కొరకు తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, ముస్లిం మైనార్టీ పెద్దలు హెచ్ఎం భాష సాబ్, కే లాల్ బాషా, అల్లా ప్రకాష్, బాబు, హుస్సేన్, రజాక్, మరియు గుండు పకరుద్దీన్ పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను కాపాడే బాధ్యత ప్రజలపై ఉంది

### - జిల్లా భూగర్భ జల వనరుల శాఖ అధికారి

**చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగస్టు 27 :**



భూగర్భ జలాలు అడుగంటకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రజలపై ఉందని జిల్లా భూగర్భ జల వనరుల శాఖ అధికారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం చిత్తూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో సెప్టెంబర్ వరకు సాధారణ వర్షపాతం నమోదైనట్లు వెల్లడించారు. జిల్లాలోని 31 మండలాల్లో 3, 6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలిపారు నింద్ర మండలం లో మినహా మిగిలిన 30 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైనట్లు వెల్లడించారు. పడమటి మండలాల్లో తూర్పు మండలాలతో పోలిస్తే భూగర్భ జలాలు తగ్గిందని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలంలో వర్షాలు అధికంగా పడితే చెరువులు నదులు నిండుతాయని లేకుంటే భూగర్భ జలాలు అడుగంట పోతాయని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా వర్షపాతం సాధారణ కంటే ఎక్కువగా నమోదయిందని ఏడాది మాత్రం సాధారణ వర్షపాతం నమోదైనట్లు గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన శాంతిపురం టిడిపి నేతలు



**శాంతిపురం-సూర్య వాస్తవం:** ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడును శాంతిపురం మండల టిడిపి నేతలు వెలగపూడి లోని ఆయన స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతిపురం మండలంలో జరగాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారు ఆయనకు వివరించి వినతి పత్రం సమర్పించారు, మండల పరిధిలోని రాజకీయ పరిణామాలు, అలాగే రాబోవు పంచాయతీ ఎన్నికల గురించి సిఎం సంతకం మండల నేతల దగ్గర ఆరా తీశారని వినికిడి, ప్రతి ఒక్కరూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చాలని అన్నారని. మన కుప్పం ప్రజలకు ఏ సమస్యవచ్చినా నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, మాజీ ఏఎంసి నాగరాజు, జి.శివశంకర్,కె. రమేష్, చంద్రశేఖర్ రెడ్డి (కెసిఆర్), భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జయంతి పూజలు

**బంగారుపాళ్యం-సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మాధవ నగర్ సమీపంలో గల ద్రౌపతి సమేత శ్రీ కృష్ణ కేశవానంద స్వామి దేవస్థానం నందు శ్రీకృష్ణ జయంతి సందర్భంగా రెండవ రోజు అభిషేక పూజలు దండువారి పల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారు అభిషేక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కురప్పల్లి నరసింహనాయుడు, సురేష్ రెడ్డి, సుబ్బారెడ్డి,బాబురెడ్డి,జిల్లా సేవా దళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలు కాపాడండి

**మైదుకూరు, సూర్య వాస్తవం:**



మైదుకూరు పట్టణములో టూ వీలర్స్ బైకులపై మైనర్ యువకులు ప్రతి బ్రేక్ పైన ముగ్గురు, నలుగురు యువకులు అతి వేగంగా ప్రధాన రోడ్లపై అల్లరి చేస్తూ,ప్రయాణం చేస్తూ ప్రజలను విద్యార్థిని, విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తున్నారని వీరి నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని మైదుకూరు అర్బన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ హసమ్ గారిని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ ఆధ్వర్యంలో సమితి సభ్యులతో కలిసి ఈరోజు సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ముఖ్యముగా రమణ మాట్లాడుతూ సాయంత్రం మూడున్నర నుండి ఐదున్నర గంటల వరకు పాఠశాలు,కళాశాలు వదిలేసే సమయంలో సమస్య ఎక్కువగా ఉన్నది, రాత్రి సమయాలలో పట్టణంలో వీధులలో యువకులు 10 గంటలనుండి 12 గంటల వరకు యవరాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారని, అలాగే మందుబాబులు స్మశానాలలో సమాధుల పైన కూర్చుని మందు చేస్తున్నారని పై మూడు సమస్యలను పరిశీలించి సమస్యల నుండి ప్రజలను విద్యార్థినీ, విద్యార్థులను ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణతో పాటు పట్టణ రైతు నాయకులు రామ్మోహన్, అహ్మద్, చొక్కము నారాయణ, దాశ రెడ్డి సుబ్బరాయుడు, రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోకులాష్టమి

### -రెండు రోజుల పాటు శ్రీకృష్ణ పరమాత్మునికి ప్రత్యేక పూజలు

**పత్తికొండ (సూర్య వాస్తవం):**

ప్రపంచానికే భగవంతుడైన శ్రీ కృష్ణ పరమాత్ముని జన్మాష్టమి వేడుకలు పత్తికొండ పట్టణంలో ఘనంగా శ్రీకృష్ణ ఆలయ కమిటీ నిర్వాహకులు రాజా నరేశ్ కుమార్ యాదవ్, ఈరన్న యాదవుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆది, సోమవారం రెండు రోజుల పాటు పత్తికొండ పట్టణంలోని కుమ్మరి వీధిలో నిర్వహించిన సంబరాలు రేపల్లె గోకులాన్ని తలపించేలా గోకులాష్టమి వేడుకలు అంబరాన్ని అంటాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి శ్రీకృష్ణుని పుట్టిన రోజు వేడుకలను పత్తికొండ యాదవ సంఘం, ఆలయ నిర్మాణ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. శ్రీకృష్ణుని పుట్టిన రోజు వేడుకలు రాత్రి ప్రత్యేక పూజలతో నిర్వహించడమే కాకుండా, పట్టణంలోని కొండగేరి, పుచ్చకాయలమాడ గ్రామ భజన బృందాలు లింగన్న యాదవ్ , వెలమకూరు శ్రీరాములు, శ్రీనివాసులు ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ పరమాత్మునినకి పెట్టు వస్త్రాలు ఊరేగింపుగా తీసుకవచ్చి అలంకరించారు. పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మండల మాజీ అధ్యక్షురాలు ఎస్. నాగరత్నమ్మ పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. త్వరలోనే శ్రీకృష్ణ పరమాత్ముని ఆలయ నిర్మిణాన్ని ప్రారంభిస్తామని నిర్మాణ కమిటీ నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం పట్టణ పురవీధుల గుండా శ్రీకృష్ణుని



చిత్రపటాన్ని ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పెద్దమ్మ గుడి ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత, మహిళలు భారీ ఎత్తున పాల్గోన్నారు. జన్మాష్టమి వేడుకల కార్యక్రమంలో పందికోన మాజీ ఎంపిటిసి మల్లికార్జున యాదవ్ , ఉరుకుంద యాదవ్, పుల్లయ్య యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, రాజేష్ యాదవ్, పులికొండ యాదవ్, వీరాంజినేయ యాదవ్ పాల్గొన్నారు

# చెవిరెడ్డి ఇష్యూతో కేడర్ లో భయం... భయం

**తిరుపతి--సూర్య వాస్తవం:**

ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి భారీ ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. దీంతో ఆ పార్టీ బలోపేతానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టి పెట్టారు. ఇప్పటికే పార్టీలో కొన్ని కీలక మార్పులు చేర్పులు చేస్తున్న ఆయన తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్ జగన్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమించారు. ఆయనకు ఏకంగా 25 పార్టీ అనుబంధ విభాగాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. అదే ఇప్పుడు వైసీపీలో అసంతృప్తికి కారణమైంది. సొంత సెగ్మెంట్లో కొడుకుని గెలిపించుకోలేక పోయిన చెవిరెడ్డి పార్టీ పటిష్టానికి ఏం పనికి వస్తారని పలువురు సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. వైసీపీ రాష్ట ప్రధాన కార్యదర్శిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని నియమించారు పార్టీ అధ్యక్షుడు జగన్. పార్టీకి అనుబంధంగా ఉన్న పాతిక విభాగా పర్యవేక్షణ బాధ్యతలు కూడా అప్పగించారు మాజీ ముఖ్యమంత్రి జగన్. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఊహించని రీతిలో ఘోరపరాజయం పాలైంది వైసీపీ. దీంతో ఆ పార్టీ బలోపేతానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టి పెట్టారు.

ఇప్పటికే పార్టీలో కొన్ని కీలక మార్పులు చేర్పులు చేస్తున్న ఆయన తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ క్రమంలో జగన్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించడంపై పార్టీ సీనియర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పార్టీ ఓటమికి కారణమైన వారిలో చెవిరెడ్డి ఒకరు అని అలాంటి వ్యక్తికి తిరిగి కీలక బాధ్యతలు అప్పగించడం పార్టీ సీనియర్లకు మింగుడుపడటం లేదంట. ఎన్నికల సమయంలో సొంత సర్వేలు చేయించి అటు తెలంగాణలో కేసీఆర్, ఇటు ఏపీలో జగన్‌ని చెవిరెడ్డి భ్రమల్లో ఉంచారన్న విమర్శలు ఉన్నాయి. అలాంటి వ్యక్తిపై జగన్ ఇంకా అంతలా నమ్మకం ఉంచడాన్ని సీనియర్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారంట. అధికారంలో ఉన్నప్పుడు జగన్ సీనియర్ నాయకులను కాదని చెవిరెడ్డికి ప్రాధాన్యత ఇచ్చారు. మంత్రి పదవి ఇవ్వకపోయినా తుడా ఛైర్మన్‌గా, ప్రభుత్వ విప్‌గా అవకాశాలు ఇచ్చారు. ఆ పదవులను అడ్డం పెట్టుకుని మంత్రికంటే ఎక్కువగా చెవిరెడ్డి చెలాయించారు. అంతేకాకుండా ప్రభుత్వంలోని పలుశాఖల నుంచి జీతాలు ఇప్పించి ఓ సర్వే టీమ్‌ను కూడా అప్పట్లో చెవిరెడ్డి నడిపారు. ఏపీతో పాటు తెలంగాణలో కూడా సర్వేలు చేయిస్తున్నాని హడావిడి చేశారు.

ముఖ్యంగా తిరుపతి, విజయవాడ, హైదరాబాద్‌లలో కార్యాలయాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున టీమ్స్ రిక్రూట్ చేసుకుంటూ హడావిడి జరిగింది. ఇక తిరుపతి జిల్లాలో తుడా ఛైర్మన్ హోదాలో టీటీడీ ఎక్స్ అఫిషియో సభ్యత్వం పొంది.. భూమనతో కలిసి పెత్తనం చేశారు. తన తర్వాత తుడా బాధ్యతలు కూమారుడికి అప్పగించారు. ఆ సమయంలో సైలంట్ గా తుడా నిధులను దారి మల్లించి తన నియోజకవర్గంలో పెద్ద ఎత్తున దుర్వినియోగం చేసారని, ముఖ్యంగా తుమ్మల గుంట చెరువు పేరుతో నిధుల దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.సర్వేల పేరుతో జగన్మోహన్ రెడ్డిని తప్పుదారి పట్టించిన వారిలో చెవిరెడ్డి కూడా ఒకరని క్యాడర్ గట్టిగా నమ్ముతుంది. అయన సర్వేలు పార్టీని కొంప ముంచాయిని అంటున్నారు. ముఖ్యంగా చెవిరెడ్డి సర్వేలు తెలంగాణలో పెయిల్ అయినా.. జగన్ ఆయన్నే నమ్మడంతో.. ఏపీలో కూడా సర్వేల హడావిడితో చెవిరెడ్డి స్వయంగా జగన్ కాన్ఫిడెన్స్ లెవల్స్ పెంచి.. పార్టీ కొంప ముంచారన్న విమర్శలు ఉన్నాయి. చెవిరెడ్డి తన నియోజకవర్గంలో 2014 నుంచే తన సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని.. ప్రతిసారి ఎన్నికల్లో వాడుకుంటూ వచ్చారు. అప్పట్లో ప్రతి వెయ్యి ఓట్లకు ఓ అనధికారిక వాలంటీర్‌ను సొంత డబ్బుతో నియమించుకుని హడావిడి చేసారు.2019 ఎన్నికల్లో అది సక్సెస్ కావడంతో జగన్ రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారని.. అదే ఆయన 30 ఏళ్ల సీఎం కలను నెరవేరకుండా చేసిందని పార్టీ శ్రేణులే అంటున్నాయి. చంద్రగిరిలో తనకు సొంత సైన్యం ఎలా ఉపయోగపడిందో చెప్పడం వల్లే జగన్ గుడ్డిగా ఫాలో అయ్యారంటారు. జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి వీర విదేయుడిని అని చెప్పుకునే చెవిరెడ్డి ఎన్నికల పలితాల తర్వాత హైదరబాద్, తిరుపతి, అమరావతి లోని తన సర్వే కార్యాలయాలు క్లోజ్ చేసి తర్వాత బెంగుళూరు షిఫ్ట్ అయ్యారు. అయితే తర్వత తన కుమారుడు మోహిత్‌రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదవ్వడంతో తిరిగి చంద్రగిరి కేంద్రంగా రాజకీయాలు ప్రారంభించారని అంటున్నారు.

రాయలసీమకు సంబంధించి పెద్దిరెడ్డి తర్వాత సీనియర్ నాయకులు అయిన అనంతపురం మాజీ ఎంపి అనంతవెంకట్రామిరెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, కర్నూలుకు చెందిన కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు ఉండగా కేవలం శ్రీకాంత్ రెడ్డితో పాటు చెవిరెడ్డిలకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించడంపై నాయకులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారంట. సీనియర్లను గౌరవించకుండా, సామాజిక సమతుల్యత పాటించకుండా.. మరోసారి తమ సొంత సామాజిక వర్గానికి చెందిన భజనపరులకు జగన్ అవకాశం ఇవ్వడం విమర్శల పావుతుంది.ఎన్నికల సమయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై జరిగిన హత్యాయత్నం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. వైసీపీ ఓటమికి ఆ ఘటన కూడా ఒక కారణమైంది. ఆ కేసులో నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మొన్నటి ఎన్నికల్లో అదే పులివర్తి నాని చేతిలో 44 వేల ఓట్ల భారీ తేడాతో ఓడిపోయాడు. మరోవైపు ఒంగోలు ఎంపీగా పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఎలాంటి ప్రభావం చూపించలేక పోయారు. అలాంటాయన విధేయతకు జగన్ వీరతాడు వేయడంపై వైసీపీ నాయకులు భగ్గుమంటున్నారు.